
JAIDEV PRASAD
SWEET'S SHOP
GARLA-507 210.
యన్.రంగారావు
సమర్పించు
శ్రీదేవి కంబైన్స్
పెద్దక్కయ్య
దర్శకత్వం
బి.ఎ.సుబ్బారావు.
సంగీతం
ఘంటసాల..
నిర్మాత:
తోట సుబ్బారావు

నటీనటులు

గుమ్మడి	హరనాథ్
కృష్ణకుమారి	వాణిశ్రీ
రమణారెడ్డి	చంద్రమోహన్
విజయలలిత	జ్యోతిలక్ష్మి
సత్యనారాయణ	కాకరాల
జి. వరలక్ష్మి	ఛాయాదేవి
కె వి. చలం	యమ్. సత్యం
సబితాదేవి	మాజేటి సిస్టర్సు
కోళ్ల సత్యం	వి. కోటేశ్వరరావు
కృష్ణయ్య	ఇ. యస్. ఆర్. కృష్ణమూర్తి
వింధ్యశ్రీ	సలీమా
బేబి శ్యామల	బేబి రాజ్యలక్ష్మి
గణేష్	,, సూర్యకుమారి

బేబి శాంత బేబి రాణి తదితరులు

నేపథ్యగాయకులు :

ఘంటసాల, పి. బి. శ్రీనివాస్, పిఠాపురం, సుశీల.

కథ : కె. పి. కొట్టారకర మాటలు : పినిశెట్టి

సంగీతం : ఘంటసాల

దర్శకత్వం : బి. ఏ. సుబ్బారావు

నిర్మాత : తోట సుబ్బారావు

రిలీజ్ : ఉషా ఫిలిమ్స్

శ్రీ గాయత్రీ ప్రెస్, విజయవాడ-3.



పెద్దక్కయ్య (చిత్రకథ)

ఆడపిల్లలుగన్నతండ్రి అవస్థలు ఆదేవుడికే ఎరుక అంటారు పెద్దలు- దేవుడి మాట ఏమోగాని- ఏడుగురు ఆడపిల్లల తండ్రి అయిన పోలీసు రామయ్య కష్టాలు చూచిన ప్రతి ఒక్కరికీ గుండె బరువెక్కుతుంది.

మంచికి మారుపేరైన రామయ్య- తన నిజాయితీ నిలుపుకోడానికి హఠాత్తుగా తన ఉద్యోగానికి రాజీనామా యిచ్చి యింటిముఖం పట్టాడు.

అప్పటికే అవసాన కాలంలోవున్న అతని భార్య యీవార్త వినక ముందే కళ్ళుమూసింది.

అందరికీ పెద్దమ్మాయి కమల- తన తల్లికిచ్చిన మాటప్రకారం కన్నతండ్రినీ మిగతా పిల్లల్నీ- కంటికి రెప్పలా కాపాడుతూ ఆ యింటికే తల్లయింది. రెండో అమ్మాయి పేరుపద్మ. ఆనంద్ అండ్ కోలో టెలిఫోన్ ఆపరేటర్‌గా పనిచేస్తుంది. మిగతా పిల్లలంతా చదువుకుంటున్నారు.

పద్మకు అనుకోకుండా ఫోనుద్వారా మధు పరిచయమయ్యాడు. ఆ పరిచయమల్లా ప్రణయంగా మారింది. మధు ఎంత మంచివాడో రమణయ్య అంత చెడ్డవాడు.

అన్నపూర్ణమ్మనే జమీందారిణి దగ్గర రమణయ్య మేనేజరు. అన్నపూర్ణమ్మకు మధుఅంటే అభిమానం. ఆ గ్రామంవచ్చిన అన్నపూర్ణమ్మ ఏకాదశిరోజు కాలువకు స్నానానికివెళ్ళగా కాలుజారి కాలువలో పడింది. నీళ్ళకు వచ్చిన కమల ధైర్యంచేసి అన్నపూర్ణమ్మను కాపాడింది. ఆనాటి నుంచీ కమలంటే తనకన్నబిడ్డలా చూసుకుంటూ ఉంటుంది.

ఆనంద్ అండ్ కంపెనీ ప్రొప్రయిటరు పేరు ఆనంద్- అతను విలాసపురుషుడు- స్నేహితుడైన మధు అతని ప్రవర్తన విమర్శించగా- మధునే దూరంచేసుకున్నాడు.

పద్మ స్నేహితురాలు మేరీ- ఆమె ప్రియుడు జాన్- జాన్‌కు మేరీకి వివాహం నిర్ణయించి మేరీతండ్రి రామయ్యదగ్గర దాచిన అయిదువందల కోసం వచ్చి అడిగాడు. ఫాదరీ దాచిన డబ్బులో నూటయాభై రూపాయలు

యింటిక్రింద ఖర్చయిందని కమల చెప్పింది. పద్మ బంగారు గొలుసు తాకట్టుపెట్టి ఆ సొమ్ము యివ్వవలసి వచ్చింది.

మేరీ పెళ్ళికి బోసిమెడతో వెళ్ళడం గురించి పద్మ బాధపడింది. యిది గ్రహించిన కమల అన్నపూర్ణమ్మ యింటికి వెళ్ళింది. ఆమె కోరిన నగ ఎరువుగా యిచ్చి – పని పూర్తికాగానే రమణయ్యకు అంద జేయమని చెప్పి అన్నపూర్ణమ్మ యాత్రలకు బయలుదేరింది.

మేరీ జాన్ వివాహానికి వెళ్ళిన పద్మ మెడలో విలువైననగ దొంగ కాజేసి పారిపోయాడు.

పోలీసులను తప్పించుకున్న దొంగ ఆ నగను పొదలో దాచడం రమణయ్య కంటబడింది. రమణయ్య ఆ నగ కాజేసి పలాయన మయ్యాడు. ఆ నగ అన్నపూర్ణమ్మ కమలకిచ్చిన నగ అనికూడా గ్రహించాడు.

గతిలేని రామయ్య ఆ నగకోసం రమణయ్యకు తనయిల్లు తనఖా వ్రాయక తప్పలేదు.

తనవల్లనే కుటుంబానికి తీరనికష్టం వచ్చిందని పరాధీనతగావున్న పద్మ ఆనంద్, పర్సనల్ శక్రటరీ మాట వినిపించుకోలేదు. ఆ కారణంగా ఆనంద్ పద్మపై విరుచుకుపడి శక్రటరీకి క్షమాపణ చెప్పుకోమన్నాడు– పద్మకు బాధకలిగి ఉద్యోగానికి రిజైన్‌చేసింది.

తనుకూడా మధుతో వస్తానని పద్మ పట్టుపట్టింది– మధు ఆ పని మంచిదికాదని ఎంతచెప్పినా ఆమె వినలేదు. మధు సరే అనక తప్పలేదు.

ఆరాత్రే పద్మ యిల్లువిడిచి మధును కలవడానికి స్టేషన్‌కు బయలు దేరింది. ఆమెపట్టాలు దాటేముందు అపాయంజరిగి క్రిందపడింది. రైలు వెళ్ళిపోయింది.

పద్మను డాక్టర్లు పరీక్షించారు. ఆమె నోరుపోయి మూగదయింది. అసలే కష్టాలోఉన్న రామయ్యకు ఈ సంఘటన గోరుచుట్టుపై రోకటి పోటయింది.

తరువాత కథ తెరపై చూడండి.

—0—

పాటలు

రచన : కొసరాజు కమల పాడినవారు : సుశీల

శ్లోకం॥ శ్రీదేవి హృదయాన చెన్నొందు స్వామి
వేదాంత వేద్యమౌ వెలుగైన స్వామి
భావనాతీత భాగ్యప్రదాత
శ్రీ వేంకటేశ తవ సుప్రభాతమ్ – తవ సుప్రభాతమ్.

పల్లవి॥ తల్లి దీవించాలి – దారి చూపించాలి
తోడుగా నీడగా – నిలిచి కాపాడాలి ॥తల్లి॥
బంగారు పాపల్లాగా – బళ్ళోకి పోవాలి
బుద్ధికల్గి శ్రద్ధగ మీరు – పాఠాలు చదవాలి
ఏపొద్దు అమ్మను తలచి – ఏడ్వకుండ వుండాలి ॥తల్లి॥
అమ్మాయి చక్కగ నీవు – ఆఫీసుకు వెడతావు
మగవాళ్ళతో భేదంలేక – మాట్లాడుతు వుంటావు
మంచితనం పెంచుకొనంగ – చనువుతోడ తిరిగేవు
మనపేరు – మనపరువు – మనసులోన మరచేవు ॥తల్లి॥

ఆనంద్

రచన : దాశరథి పద్యములు పాడినవారు : ఘంటసాల

చెలియ కురుల నీడ – కలదు రవ్వలమేడ
చెలియ కనులలోన – కలదు వలపు
చెలియ పెదవులందు – కలదోయి అమృతము
చెలియలేని బ్రతుకు – వలదు వలదు

మేరే మహబూబ్ : ఇధర్ ఆవో ...
మధువు పెదవిదాటి మైమరపించు
వధువు పెదవితాకి పరవశించు
మధువు వధువు కలిగి మనజాలినప్పుడు
స్వర్గ సుఖముగోరు చవట ఎవడు.



మేరే బుల్‌బుల్ ! సునోతో.. .
నిన్నగడచిపోయె – ఎన్నడు మరిరాదు
రేపుకొరకు ఎదురుచూపు వలదు

నేడు జారవిడుచువాడు - దౌర్భాగ్యుడు - వట్టిదౌర్భాగ్యుడు
అనుభవించు సుఖములన్ని నేడే - అనుభవించు..

ఆశా అండ్ ఆనంద్

రచన దాశరథి   పాడినవారు : ఘంటసాల అండ్ సుశీల



ఆశా-పల్లవి॥ విరబూసెను - వలపుల రోజా
నినుకోరెను - చల్లని రాజా ॥విర॥

ఆనంద్ : ఏలా యింత నిషా... ఏలా యింత ఖుషిబోలో...
ఆశా : సునో....
మనసే మధుశాలా - కనులే మధుప్యాలా
నాలో ఒక జ్వాలా - రగిలెను ఈ వేళ
నా వయసే కానుకగా ఒసగెద రారా
తీపి తీపి కౌగలింత లీరా.... ॥విర॥
ఆనంద్ : క్యానాచ్ హై : ప్యారీ ? క్యాభావ్‌సే గాయాహై గావో...నాచో....
ఆశా : పీవో....
జాబిలి నీకోసం జగతికి వాలినది
నీ మధు పాత్రికలో నిగనిగ లాడినది
చల్లని ఈ వెన్నెలలో మైమరచేము
ఆశా అండ్ ఆనంద్ గానా బజానాలో తేలిపోయేము ॥విర॥
ఆనంద్ : వాఁ బహూత్ ఖూబ్..
ఆశా : విరబూసెను - వలపుల రోజా
నిను చేరేను - చల్లని రాజా

మధు అండ్ పద్మ

రచన : సి. నారాయణరెడ్డి   పాడినవారు : ఘంటసాల-సుశీల

మధు : ఎదురు చూసే కళ్ళలో - ఒదిగి వున్నది ఎవ్వరో
పద్మ : రాజుకాని నారాజు అను-రాగంలో రే రాజు
ఎదురు చూసే కళ్ళలో - ఒదిగి వున్నది ఎవ్వరో



మధు. చిలక కాని రా చిలుక తొలి
వలపుల వెన్నెల తునక
సిగనిండ పారిజాతాల దండ
వగలొల్క చేరరావే
గగనాల నీడ మేఘాలవాడ
బిగి కౌగలీయ రావే

పద్మ : నన్ను లాలించి తెన్ను చూపించి మిన్నులందించినావే
ఎదురు చూసే కళ్ళలో – ఒదిగి వున్నది ఎవ్వరో
మధు : చిలక కాని రాచిలుక తొలి – వలపుల వెన్నెల తునక
పద్మ : తొలిచూపులోనె నిను చేరగానే పలికింది మౌన వీణ
మలిచూపులోనె పెనవేయగానే కురిసింది పూలవాన
మధు : నీవు నాలోనె నేను నీలోనె నిండి వున్నాము కాదా
ఎదురు చూసే కళ్ళలో – ఒదిగి వున్నది ఎవ్వరో
రాజు కాని నా రాజు అను – రాగంలో రే రాజు

ఆనంద్, మధు అండ్ అమ్మాయిలు

రచన : సి. నారాయణరెడ్డి - పాడివారు : ఘంటసాల, పి. బి. అండ్ సుశీల

ఆనంద్–పల్లవి॥ పిక్నిక్–పిక్నిక్–పిక్నిక్
చెకచెకలాడే–టెక్నిక్
పిల్లగాలికి–ఒళ్ళు మరచి
జల్లులాగా జలజలకురుస్తూ రావాలి–రావాలి ॥పిక్నిక్॥

ఆనంద్ : చుక్కలన్నీ చుట్టు నిలిచీ
షోకుగా నిను రమ్మంటే
బిక్క మొగము వేశావా
చక్కనైన చందురుడా

అమ్మాయిలు : అహ చక్కనైన చందురుడా
ఎంచక్కనైన చందురుడా

మధు : పూత మెరుగుల చుక్కలంటే
రోతలే ఈ చంద్రునికి



మనసులోనె మధువు దాచే
కలువ కావలె ఈతనికి

అమ్మాయిలు : నో.........నో ...

ఆనంద్ అండ్ అమ్మాయిలు

పిక్నిక్-పిక్నిక్-పిక్నిక్
చెక చెకలాడే-టెక్నిక్
పిల్లగాలికి ఒళ్లు మరచీ
జల్లులాగా జలజలకురుస్తు రావాలి-రావాలి

ఆనంద్ : ఎదుటలేని కలువపైనే
ఎంత మోహం వారేవా
నిన్నువలచే కన్యలుండే
నేడు జార విడిచేవా

అమ్మాయిలు : ఈనాడే జార విడిచేవా
ఈనాడే జార విడిచేవా

మధు : పైసాచూపి పరువం దోచేనిన్ను
పైసాకోసం వలపులు అమ్మే మిమ్మూ
తలచుకుంటే సిగ్గుచేటు
నలుగురిలో నగుబాటు

అమ్మాయిలు : నో.........నో........

అందరు : పిక్నిక్ - పిక్నిక్ - పిక్నిక్
చెకచెకలాడే - టెక్నిక్
పిల్లగాలికి - ఒళ్ళుమరచీ
జల్లులాగా జలజల కురుస్తు రావాలి రావాలి

రచన : ఆరుద్ర లత పాడినవారు : సుశీల

పల్లవి : చూడాలి అక్కను చూడాలి - రావాలి యింటికి తావాలి
కన్నీరు తుడవాలి - మా వెన్ను నిమరాలి ॥చూడా॥
యిలువీడి పెద్దక్క వెళ్ళిపోయె-యింటిల్లి పాదికి దిగులాయె



చిననాడె మా అక్క కరువాయె
చిన్నక్క చూపులె భయమాయె
॥చూడా॥

మా బాధ నాన్నకు తెలుసు కాని
మారింది రాయిగ మనసు
మా అక్క ఏదంటె తిడతారు
మారాముచేస్తే కొడతారు
॥చూడా॥

మేమేమి పాపము చేశాము
మమ్మేల దూరము చేశారు
మా యింట వెలుగే తొలిగింది
మాకింక ఏడుపె మిగిలింది
॥చూడా॥

రచన : శ్రీ శ్రీ　　బ్యాక్గ్రౌండ్ పాట　　పాడినవారు : ఘంటసాల

సాకి : జీవితమె భారము - చావడమే సులభము
చనిపోయి నీవేది సాధించవు యిది నిజం-
యిది నిజం - యిది నిజం

పల్లవి : తోడుతేనినీకు ఆ దేవుడె వున్నాడు
దారితేని నీవు ఏదారిని పోతావు
॥తోడు॥

చరణం : తల్లి నిన్ను కోరెను చెల్లెళ్ళను కావగ
వారిని దరిచేర్చు వరకు వీడకుమా ధైర్యము
నిను నమ్మిన పసివారల, కావడమే ధ్యేయము ॥తోడు॥

చరణం : పాపాత్ముల సైతము కాపాడే దైవము
ఏడుకొండలస్వామి నిన్ను ఆదరించు నేడు
ఆ స్వామిమీద భారముంచి సాగవమ్మ ముందుకు ॥తోడు॥

తిలక్ తత్వం

రచన: కొసరాజు   పాడినవారు: పిఠాపురం



పల్లవి: వినవలెనమ్మా మీరు — వినవలెనయ్యా
అమ్మల్లారా — అయ్యల్లారా
తిలక్ — చెప్పిన — వేదాంతం
తియ్యని — అనుభవ సారం ॥విన॥

ముఖము చంద్రమండలమని —
మురిసిపోతారు
పెదవి దొండపండని —
బలే భ్రమసిపోతారు
ముసలితనం — ముసిరినపుడు
బొస్సినోరు — చూసినపుడు
ఈసడించుకుని — ఛీయని — తొలగి తొలగి పోతారు ॥విన॥
వయసు పులకరించినపుడు — వలపులోన మునిగేరు
డబ్బులున్నవరకు తాగి — తబ్బిబ్బైపోయేరు
వయసు కాస్త జారిపోతె—డబ్బు కాస్త కరగిపోతె
కళ్ళుతెరచి చూస్తారు — కావిగుడ్డలు కడతారు ॥విన॥
ఉన్నవరకు యీనేలను — నాది నాది అంటారు
ఎందరు మారిరో తెలియక — విర్రవీగుతుంటారు
కారులపై తిరిగిన పై మేడలోవున్న — చివరకు
కుక్కలపాలో దేహం నక్కలపాలో తెలియదు ॥విన॥

సాంకేతికవర్గం

పాటలు	—	కొసరాజు, ఆరుద్ర, శ్రీ శ్రీ, సి. నారాయణరెడ్డి, దాశరధి.
పద్యములు	—	దాశరధి
శబ్దగ్రహణం	—	పిళ్ళై
ఛాయ	—	యస్. యస్. లాల్
కళ	—	వాలి
కూర్పు	—	బి. గోపాలరావు
నృత్యం	—	హీరాలాల్ అండ్ జెమినిరాజు
దుస్తులు	—	బి. నారాయణమూర్తి
స్టిల్సు	—	డి. రాధాకృష్ణమూర్తి
మేకప్	—	రమేష్ అండ్ సురేష్
పబ్లిసిటి	—	స్టూడియో కేతా
ప్రెస్ పబ్లిసిటి ఇన్‌చార్జి	—	శ్రీకృష్ణ
ప్రెస్ పబ్లిసిటీ	—	జోతీ పబ్లిసిటీస్
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	—	ఐ. నాగేంద్రరావు
నిర్వహణ	—	నల్లజర్ల వెంకటసత్యనారాయణ తోట రంగారావు
సహ దర్శకత్వం	—	ప్రకాశరావు
లేబరేటరి	—	విజయ
స్టూడియో	—	వీనస్ స్టూడియో

సహాయకులు

దర్శకత్వం	—	కె. యస్. ప్రసాద్
ఛాయ	—	మణి
కళ	—	బి. ప్రకాశరావు
దుస్తులు	—	చెల్లారావు, బాషా, సూకరాజు
మేకప్	—	జయకృష్ణ
కూర్పు	—	కె. బాబూరావు
ప్రొడక్షన్	—	పి. కృష్ణయ్య, శ్రీనాథరావు
డ్రైవర్సు	—	కోటేశ్వరరావు, సత్యనారాయణ సాంబశివరావు


యస్. రంగారావు
సమర్పించు
శ్రీదేవి కంబైన్స్
పెద్దక్కయ్య
సంగీతం
ఘంటసాల
నిర్వహణ:
యస్. వి. సత్యనారాయణ
దర్శకత్వం
బి. ఏ. సుబ్బారావు
నిర్మాత:
తోట సుబ్బారావు